

Visit us @ http://epaper.suryaa.com

నేటి దినపత్రిక

సూర్య

www.suryaa.com

నిజామాబాద్ - కామారెడ్డి

సోమవారం, 02 సెప్టెంబర్ 2024

పేజీలు: 05


# డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను స్వాధీన పరుచుకున్న స్థానికులు.

బీర్కూర్, సెప్టెంబర్ 01, సూర్య మేజర్ న్యూస్


బీర్కూర్ లో గత రెండేళ్ల క్రితం నిర్మించినటువంటి రెండు పడక గదుల ఇళ్ళను నాయకులు అధికారులు పంపిణీ చేయకపోవడంతో ప్రస్తుతం రెండు రోజుల నుండి కురుస్తున్న భారీ వర్షాల కారణంగా ఇల్లు లేక గతంలో రెండు పడక గదులు పంపిణీలు లబ్ది చెందక పోయిన బాధితులు మరికొందరు అనర్హులు రెండు పడక గదిలోకి చొరబడి స్వాధీనం చేసుకున్నారు. ఈ విషయంలో అధికారులు, నాయకులు స్పందించి గ్రామంలో ఉన్నటువంటి నిరుపేదలను గుర్తించి తక్షణమే ఇల్లు కేటాయించాలని కోరుతున్నారు. ఈ విషయమై రెవెన్యూ అధికారులు, పోలీసులు సంఘటన ప్రాంతానికి చేరుకుని ప్రతి ఒక్కరికి న్యాయం చేస్తామని తెలపడంతో స్వాధీన పరుచుకున్న ఇండ్లను వదిలేసి వెళ్లిపోయారు.



# కళ్యాణి ప్రాజెక్ట్ నాలుగు గేట్లు ఎత్తివేత.

ఎల్లారెడ్డి, సెప్టెంబర్ 01, సూర్య మేజర్ న్యూస్

రెండు రోజులు గా కురుస్తున్న వర్షాలకు ఎగువ ప్రాంతం నుంచి వస్తున్న వరదకు ఎల్లారెడ్డి మండలంలోని తిమ్మారెడ్డి శివారు ప్రాంతంలో ఉన్న కళ్యాణి ప్రాజెక్ట్ నాలుగు గేట్లను ఎత్తి 6150 క్యూసెక్కుల నీటిని మంజీర లోకి 150 క్యూసెక్కుల నీటిని నిజాంసాగర్ ప్రధాన కాలువలోకి విడుదల చేసినట్లు నీటి పారుదల శాఖ ఏ ఈ శివ కుమార్ తెలిపారు. ప్రాజెక్ట్ పూర్తి స్థాయి నీటి మట్టం 409.50 మీటర్లకు గాను ప్రస్తుతం 409.50 మీటర్ల నీరు నిల్వ ఉందని తెలిపారు.



# నేడు ప్రజావాణి రద్దు

కామారెడ్డి బ్యూరో, సూర్య మేజర్ న్యూస్, సెప్టెంబర్ 01

సోమవారం నాడు కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని జిల్లాలో కురుస్తున్న అధిక వర్షాల వలన రద్దు చేసినట్లు జిల్లా కలెక్టర్ ఆశీస్ సాంగ్వాన్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ విషయాన్ని గమనించి ప్రజలు ప్రజావాణి కార్యక్రమానికి కలెక్టర్ కార్యాలయానికి సోమవారం నాడు రావద్దని ప్రకటనలో జిల్లా కలెక్టర్ తెలిపారు.

# ప్రైవేటు వద్దంటారు.. ప్రభుత్వ ఆసుపత్రిలో సిబ్బంది ఉండరు

- ప్రైవేటు బందుతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న రోగులు
- భారీ వర్షాలతో వైద్య మందక రోగుల ఆగ చాట్లు

బిక్కనూర్, సెప్టెంబర్ 01, సూర్య మేజర్ న్యూస్

గత వారం రోజులుగా మండలంలో ఆర్ఎంపి, పిఎంపి ఆస్పత్రులపై మండల వైద్యాధికారులు తనిఖీలు నిర్వహించి నిబంధనల పేరుతో కొన్ని ప్రైవేటు క్లినిక్లను సీజ్ చేయగా, ఆర్ఎంపి పిఎంపి ప్రైవేటు ఆస్పత్రులలో కేవలం ప్రథమ చికిత్స మాత్రమే చేయాలని ఆదేశాలు జారీ చేయడంతో, సుదీర్ఘ అనుభవం ఉన్న ఆర్ఎంపి, పి.ఎం.పి డాక్టర్లు వైద్యాధికారుల సూచనల మేరకు కేవలం ప్రథమ చికిత్స మాత్రమే చేస్తుండడంతో వారిని నమ్ముకున్న రోగులు ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్తే అక్కడ సిబ్బంది లేకపోవడంతో రామాయంపేట, కామారెడ్డి లో ఉన్న ప్రైవేటు ఆసుపత్రులకు వెళ్లి వేలాది రూపాయలు సమర్పించుకోవాల్సి వస్తుందని రోగులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం ప్రభుత్వ ఆస్పత్రిలో డాక్టర్ ఒక్కరే ఉండడం, ఫార్మాసిస్టు లేకపోవడంతో రోగులకు మందులు ఇచ్చే వారే కరువయ్యారు. ఒక పక్క ప్రైవేటు ఆసుపత్రులలో వైద్యం చేయరాదని ఆదేశాలు జారీ చేస్తున్న వైద్య ఆరోగ్యశాఖ అధికారులు ప్రభుత్వ ఆసుపత్రిలో డాక్టర్లను నియమించక ముందే ప్రైవేటు ఆసుపత్రులపై తనిఖీల పేరుతో దాడులు చేయడం ఎంతవరకు సబబు అని రోగులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. 24 గంటలు ప్రజలకు అందుబాటులో ఉండే ఆర్ఎంపి పిఎంపి వైద్యులు వైద్యశాఖ తీసుకున్న నిర్ణయం వల్ల కామారెడ్డి ప్రైవేట్ ఆసుపత్రికి వెళ్ళవలసి వస్తుందని, సమయానికి బస్సులు అందుబాటులో లేకపోవడంతో అర్ధరాత్రి పూట నరకయాతన అనుభవిస్తూ అప్పులు చేసి కామారెడ్డి ప్రైవేటు ఆసుపత్రిలో వైద్యం చేయించుకోవాల్సిన పరిస్థితి దాపురించిందని మండలవాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా తమ ఆరోగ్య రక్షణ కోసం రాత్రి పగలు తేడా లేకుండా తమ ఆరోగ్యాన్ని రక్షిస్తున్న ఆర్.ఎం.పి, పిఎం పి వైద్యులు చేస్తున్న సేవలను యధా విధంగా చేసుకునే విధంగా వైద్యాధికారులు వారికి అవకాశాలు కల్పించాలని, లేనిచో ప్రభుత్వ ఆసుపత్రిలో వెంటనే ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయాలని, మండల వాసులు కోరుతున్నారు.





# రక్షిత ఆత్మహత్య వెనుక అసలు కారణాలేంటి?

- సీసీ కెమెరాలలో రికార్డు కాకపోవడం వెనుక అనేక అనుమానాలకు దారితీస్తుంది
- రక్షిత మృతి పై పోలీసులు సమగ్ర విచారణ జరపాలి.
- ఏ ఐ పి యస్ యు రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు బోడ అనిల్, మన్నె కుమార్ డిమాండ్

ఉమ్మడి నిజామాబాద్ జిల్లా ప్రతినిధి
సెప్టెంబర్ 01, సూర్య మేజర్ న్యూస్

రక్షిత ఆత్మహత్యపై సమగ్రమైన విచారణ జరిపించాలని అక్కడ ఉన్నటువంటి సీసీ కెమెరాలలో రికార్డు కాకపోవడం అనేక అనుమానాలకు దారితీస్తుందని ఏఐపిఎస్యు విద్యార్థి సంఘం నాయకులు అన్నారు. ఈ సందర్భంగా ఏఐపిఎస్యు రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు బోడ అనిల్, మన్నె కుమార్ మాట్లాడుతూ., అక్బర్ నగర్ అగ్రికల్చర్ పాలిటెక్నిక్ హాస్టల్ నందు విద్యార్థిని రక్షిత మృతికి గల కారణాలు తెలవకుండానే, మృతదేహాన్నీ కుటుంబీకులు వచ్చేంతవరకు ఉంచకుండా, స్థానిక పోలీసులు మృతదేహాన్ని హుటాహుటిగా బోధన్ ఏరియా ఆసుపత్రికి పోస్టుమార్టం నిమిత్తం పంపించడం చాలా దారుణం అని ఆగ్రహం వ్యక్తం చేశారు. రక్షిత ది నిజంగానే ఆత్మ హత్యనా? లేక హత్య నా? పోలీసులు సమగ్ర విచారణ జరపాలని, స్థానిక ఎమ్మెల్యేలు పోచారం శ్రీనివాస్ రెడ్డి, పొద్దుటూరి సుదర్శన్ రెడ్డి బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. మృతికి గల కారణాలను తక్షణమే మీడియా ముఖంగా బహిర్గతం చేయాలని డిమాండ్ చేశారు.





- వర్ష ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించిన మున్సిపల్ చైర్మన్
- కళ్యాణి ప్రాజెక్ట్ నాలుగు గేట్లు ఎత్తివేత.
- ప్రియుడే హంతకుడు. మమత హత్య కేసును చేదించిన పోలీసులు.

(వివరాలు లోపలి పేజీలో....)

# ప్రియుడే హంతకుడు...

## మమత హత్య కేసును చేదించిన పోలీసులు.

బాన్సువాడ, సెప్టెంబర్ 01, సూర్య మేజర్ న్యూస్

బాన్సువాడ పట్టణంలోని సెవెన్ హిల్స్ ఆసుపత్రి లో నర్సు గా పని చేస్తున్న మమతను హత్య కేసును పోలీసులు చేదించారు. ప్రేమించిన ప్రియుడే మమత ను హత్య చేసినట్లు పోలీసుల ముందు అంగీకరించారు. ఈ విషయంపై పోలీసులు మీడియాకు ప్రకటన విడుదల చేశారు. మమత ప్రియుడు ప్రశాంత్ ని విచారణ చేయగా హత్య చేసిన విషయం బయటకు వచ్చిందని తెలిపారు. కూతురు ఆత్మహత్య కు నిరుడి ప్రశాంత్ కారణమని కుటుంబ సభ్యులు ఇచ్చిన పిర్యాదు మేరకు విచారణ చేపట్టారు. వివరాల్లోకి వెళ్తే మమత, ప్రశాంత్ మూడేళ్లుగా ప్రేమించుకుంటున్నారు. పెళ్లి విషయంలో వీరి మధ్య గొడవలు మొదలయ్యాయి. మమత తల్లి ఐదు రోజులు సెలవు పెట్టి రమ్మని ఒత్తిడి చేస్తుందని చెప్పడంతో ప్రశాంత్ తన తల్లి తో ప్రేమ విషయం వివరించాడు. మన కంటే వారిది ఎక్కువ కులం కావడంతో పెళ్లి విషయాన్ని ప్రశాంత్ తల్లి తిరస్కరించింది. చెల్లి పెళ్లి చేశాక మన పెళ్లి విషయం తల్లి ని ఒప్పించి చేసుకుంటాను ఇప్పుడు కుదరదు అని మమత కు ప్రశాంత్ చెప్పడంతో, మీ అమ్మ పెళ్లికి ఒప్పుకోదు ఇప్పుడే పెళ్లి చేసుకుందాం అని మమత మరింత ఒత్తిడి చేసింది. మమత నుండి ఎలాగైనా తప్పించుకోవాలని ఆగష్టు 30 తేదీన మమతా అద్దెకు ఉన్న ఇంటికి



వెనుక డోర్ నుండి వెళ్లి చున్నీతో ఉరివేసి హత్య ప్రశాంత్ హత్య చేశాడు. ఫ్యాన్ కు ఊరి వేసుకొని ఆత్మహత్య చేసుకుంది అని స్నేహితుని కి కాల్ చేసి డాక్టర్ నీ తీసుక రమ్మని చెప్పడంతో బయట తిరిగి వచ్చిన స్నేహితుడు డాక్టర్ రావడం లేదు అని చెప్పాడు. ఇద్దరు కలిసి మమత ను బయటకు తీసుకవస్తున్న సమయంలో ఇంటి యజమాని ఏమైంది అని ప్రశ్నించగా సొమ్మ సిల్లి పడిపోయింది. ఆసుపత్రికి తీసుకొని వెళ్తున్నామని చెప్పడం తో ముగ్గురు కలిసి ఆసుపత్రికి తీసుకొని వెళ్లారు. అప్పటికే మృతి చెందిందని వైద్యులు నిర్ధారించారు. మమత బందువులకు ఫోన్ చేసి ఊరి వేసుకొని ఉంది అని చెప్పి ప్రశాంత్ అక్కడి నుంచి పారిపోయాడు. ప్రశాంత్ పై హత్య కేసు నమోదు చేసి రిమాండ్ పంపినట్లు బాన్సువాడ సిఐ కృష్ణ వెల్లడించారు.

## వర్షంలో పనులు చేపట్టిన మున్సిపల్ సిబ్బంది.

భీమ్‌గల్, సెప్టెంబర్ 01, సూర్య మేజర్ న్యూస్

బంగాళాఖాతం లో ఏర్పడిన వాయుగుండం కారణంగా రెండు, మూడు రోజులు అతి నుండి, భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో మున్సిపల్ ఆధ్వర్యం లో చర్యలు చేపట్టారు. గతంలో జరిగిన తప్పులు మళ్లి పునరావృతం కాకుండా ముందు జాగ్రత్తలు తీసుకున్నారు. వాన నీరు పోయేందుకు అడ్డుగా నిలిచిన చెత్తను, ముళ్ల పొదలను తొలగించారు. మున్సిపల్ పరిధిలోని వివిధ వార్డుల్లో ఉదయం నుండి సాయంత్రం వరకు జేసీబీ సహాయంతో యుద్ధ ప్రతిపాదికన చర్యలు చేపట్టారు. మురికి కాలువల్లో పేరుకు పోయిన చెత్తను తొలగించారు. నీరు పోయేందుకు అడ్డుగా ఉన్న చెట్లను, ముళ్ల పొదలను తొలగించారు. గతంలో నీరు పోయేందుకు అనువుగా ఉండే దారులు మూసుకుని పోగా వాటిని క్లియర్ చేశారు. అయ్యప్ప నగర్లో గత రెండు వర్షాకాలల్లో నీరు నిలిచి ఇబ్బంది గా మారిండే కాని ఈసారి మున్సిపల్ అధికారులు నీరు నిలువకుండా చర్యలు తీసుకోవడం జరిగింది. వర్షం కురుస్తున్న జిల్లా అధికారుల ఆదేశాల మేరకు మున్సిపల్ సిబ్బంది,



కౌన్సిలర్లు ఆదివారం దగ్గరుండి పనులు చేయించారు. ముందు జాగ్రత్తగా మున్సిపల్ కార్యాలయం లో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసి అత్యవసర సేవలు అందించేందుకు నలుగురు సిబ్బంది ని నియమించడం జరిగింది. ప్రజలు ఏదైనా సమస్య వస్తే కంట్రోల్ రూమ్ కీ కాల్ చేయాలని ప్రచారం నిర్వహించారు. ఏ రాత్రి అయినా ప్రజలకు అందుబాటులో ఉండి సేవలు అందించేందుకు మున్సిపల్ సిబ్బంది, అధికారులు సిద్ధంగా ఉన్నట్లు మున్సిపల్ చైర్మన్ కన్నె ప్రేమలత, మున్సిపల్ కమీషనర్ వై.రామకృష్ణ వెల్లడించారు.

## చెరువులను పరిశీలించిన ఇరిగేషన్ అధికారులు.

ఎడపల్లి, సెప్టెంబర్ 01, సూర్య మేజర్ న్యూస్

ఎడపల్లి మండల కేంద్రంలోని పలు చెరువులను ఇరిగేషన్ ఏ ఈ ఈ అధికారి రాజ్యలక్ష్మి, తహసిల్దార్ ధన్వాల్, ఎస్సై వంశీకృష్ణారెడ్డి ఆదివారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఇరిగేషన్ ఏ ఈ ఈ రాజ్యలక్ష్మి మాట్లాడుతూ., రైన్ ఎఫెక్టెడ్ ట్యాంక్ చెరువులను పరిశీలనలో భాగంగా పెద్ద చెరువు, బతుకమ్మ చెరువు, ఆడి చెరువు రైల్వే లైన్లకు నీరు చేరువగా ఉన్నాయా అని తెలుసుకున్నారు. ప్రస్తుతము గ్రామంలో గల చెరువు నీరు రైన్ ఎఫెక్టెడ్ ట్యాంకు



చేరువుగా లేవని అన్నారు.

## అమర్ల బండ వాగు ఉధృతిని పరిశీలించిన అదనపు కలెక్టర్

సదాశివనగర్, సెప్టెంబరు 01, సూర్య మేజర్ న్యూస్

భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో మండలంలోని అమర్ల బండ వాగు ఉధృతంగా ప్రవహిస్తుడంతో అడిషనల్ కలెక్టర్ శ్రీనివాస్ అక్కడికి చేరుకొని పరిశీలించారు. అలాగే మండలంలో వివిధ గ్రామాల్లో వరద పరిస్థితిని పరిశీలించి అధికారులకు వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రజలకు అందుబాటులో ఉండి ముందస్తుగా చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. జిల్లా పంచాయతీ అధికారి శ్రీనివాస్, డి ఎల్ పి ఓ శ్రీనివాస్, ఎంపీడీవో సంతోష్ కుమార్, తాసిల్దార్ గంగాసాగర్, ఎంపీ ఓ సురేందర్ రెడ్డి, పంచాయతీరాజ్ ఏఈ సురేష్ కుమార్ లు తదితరులు పాల్గొన్నారు



## నాగిరెడ్డిపేట తహసిల్దార్ గా శ్రీనివాస్ రావు.

నాగిరెడ్డిపేట, సెప్టెంబర్ 1, సూర్య మేజర్ న్యూస్

నాగిరెడ్డిపేట తహసిల్దార్ శ్రీనివాస్ రావు పదవి బాధ్యతలు చేపట్టారు. ఇదివరకు నాగిరెడ్డిపేట తహసీల్దార్ గా పని చేసిన లక్ష్మణ్ అవినీతి, అక్రమాలకు పాల్పడగా, అతన్ని జిల్లా కలెక్టర్ అశిష్ సంగ్వాన్ విచారణ జరిపి గురువారం సస్పెన్షన్ చేశారు. ఆయన స్థానంలో ఎల్లారెడ్డిలో డివిజనల్ అడ్మినిస్ట్రేషన్ అధికారిగా పనిచేస్తున్న శ్రీనివాస్ రావు కు నాగిరెడ్డిపేట ఫుల్ ఇంచార్జీ తహసీల్దార్ గా బాధ్యతలు అప్పగించడంతో ఆయన బాధ్యతలు చేపట్టారు.



## గుర్తు తెలియని వ్యక్తి ని ఆస్పత్రికి తరలించిన పోలీసులు

సదాశివనగర్, సెప్టెంబర్ 01, సూర్య మేజర్ న్యూస్

మండలంలోని పద్మాజివాడి ఎక్స్ రోడ్ లో రోడ్డు ప్రక్కన పడిపోయిన గుర్తు తెలియని వ్యక్తిని సదాశివనగర్ పోలీసులు కామారెడ్డి ఏరియా ఆసుపత్రికి తరలించి చికిత్స చేయిస్తున్నట్లు తెలిపారు.



## ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలు

రెంజల్, సూర్య మేజర్ న్యూస్, సెప్టెంబర్ 01

గత రెండు రోజుల నుండి ఎడతెరిపి లేకుండా వర్షాలు సమృద్ధిగా కురుస్తున్నాయి. రెంజల్ మండలంలో గత శనివారం రాత్రి నుండి తుఫాను ప్రభావితం కావడంతో ఎడతెరిపి లేకుండా వర్షం కురుస్తూనే వుంది. మండలంలోని వాగులు వంకలు చెరువులు పొంగి నిండుకుండలాగా మారాయి. ఈదురు గాలులతో కూడిన వర్షం ప్రారంభమై, చినుకు కూడా ఆగకుండా వర్షం పడుతూనే ఉంది. ఏకతాటిగా వర్ష ప్రభావంతో ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారు. రెంజల్ మండలంలో గత రాత్రి నుండి సుమారు 48.6 ఎంఎం వర్షపాతం నమోదైనట్లు అధికారులు తెలిపారు.



# పారిశుద్ధ్య పనులను సక్రమంగా నిర్వహించాలి

మాక్లూర్, సూర్య మేజర్ న్యూస్, సెప్టెంబర్ 01

గ్రామాల్లో పారిశుద్ధ్య పనుల నిర్వహణ సక్రమంగా చేపట్టాలని జిల్లా పంచాయతీ అధికారి తరుణ్ కుమార్ అన్నారు. ఆదివారం డిపిఓ తరుణ్ కుమార్ మాక్లూర్ మండల కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ., మన జిల్లాకు భారీ వర్షాలు అన్న నేపథ్యంలో ప్రజలు జాగ్రత్తగా ఉండాలని సూచించారు. అత్యావసరమైతే తప్ప ప్రజలు బయటకి రావద్దాన్నారు. సీజనల్ వ్యాధులు ప్రబాలుతున్న నేపథ్యంలో పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. పచ్చదనానికి అధిక ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. డ్రైనేజీలో వర్షపు నీరు వెళ్తున్న తీరును పరిశీలించారు. అలాగే ఓటర్ లిస్ట్ మ్యాపింగ్ పక్రియను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.




# నిండుకుండలాగా త్రివేణి గోదావరి నది

రెంజల్, సూర్య మేజర్ న్యూస్, సెప్టెంబర్ 01



ఎగువ ప్రాంతాలలో గత రెండు రోజుల నుంచి కురుస్తున్న భారీ వర్షాలకు వరద నీరు భారీ ఎత్తున చేరడంతో కందకుర్తి త్రివేణి సంగమ గోదావరి నది నిండుకుండలాగా ప్రవహిస్తుంది. మంజీరా, హరిద్ర, గోదావరి నదుల నుండి భారీ ఎత్తున నీటి ప్రవాహం చేరడంతో బ్రిడ్జిని ఆనుకొని ఉధృతంగా ప్రవహిస్తూ పరుగులు పెడుతోంది. నదిలో ఉన్నటువంటి పురాతన శివాలయం నీట మునిగిపోయింది. భారీ ఎత్తున వస్తున్న వరద నీరు దిగువ ప్రాంతమైనటువంటి ఎస్సారెస్పీ లోకి భారీగా క్యూసెక్కుల నీరు చేరుతుంది. నది పర్వాక ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలంటూ అధికారులు హెచ్చరికలను జారీ చేశారు.



నదిలో మునిగిన శివాలయం

# నేడు విద్యా సంస్థలకు సెలవు

సదాశివనగర్, సెప్టెంబర్ 01, సూర్య మేజర్ న్యూస్

మండలంలోని విద్యా సంస్థలకు సోమవారం సెలవు ప్రకటించినట్లు సదాశివనగర్ మండల విద్యాదికారి యోసఫ్ ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వా న్ ఆదేశాల మేరకు బారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో సెలవు ప్రకటించినట్లు తెలిపారు.

# పొంగి పొర్లుతున్న పోచారం ప్రాజెక్టు.

- ♦ పాజెక్టులోకి 30 వేల క్యూసెక్కుల ఇన్ ఫ్లో.
- ♦ హర్షం వ్యక్తం చేస్తున్న ఆయకట్టు రైతులు.
- ♦ పోచారం ప్రాజెక్టును సందర్శించిన జిల్లా ఇరిగేషన్ చీఫ్ ఇంజనీర్ శ్రీనివాస్.



నాగిరెడ్డిపేట
సెప్టెంబర్ 01, సూర్య మేజర్ న్యూస్

శనివారం రాంత్రి నుంచి కురుస్తున్న భారీ వర్షాలతో మండలంలోని పోచారం ప్రాజెక్టు పూర్తి స్థాయిలో నిండి పొంగి పొర్లుతోంది. ప్రాజెక్టు పూర్తి నీటి సామర్థ్యం 20.5 అడుగులు (1.820 టీ ఎంసిలు) కాగా శనివారం రాత్రి నుంచి కురుస్తున్న వర్షాలకు పోచారం ప్రాజెక్టు పూర్తి స్థాయిలో నిండిపోయింది. పోచారం ప్రాజెక్టు ఎగువ ప్రాంతమైన మంచిప్ప అడవుల్లోనూ, లింగంపేట, గాంధారి, తదితర మండలాల్లో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా లింగం పేట, గుండారంవాగుల ద్వారా పోచారం ప్రాజెక్టు లోకి వరద నీరు భారీగా రావడంతో ఆదివారం ఉదయం నుంచి గంట గంటకు ప్రాజెక్టులో నీటి మట్టం పెరిగి సాయంత్రానికి పూర్తి స్థాయిలో నిండి పొంగిపొర్లింది. పోచారం ప్రాజెక్టు 30 వేల క్యూసెక్కుల ఇన్ ఫ్లో వచ్చి చేరు తున్నట్టు ఎల్లారెడ్డి నీటిపారుదల శాఖ డీఈ ఈ వెంకటేశ్వర్లు తెలిపారు. ప్రాజెక్టు పూర్తి స్థాయిలో నిండడంతో ప్రాజెక్టులోకి వస్తున్న ఇన్ ఫ్లో మొత్తం ప్రాజెక్టు కట్టపై నుంచి క్రిందికి జారి పడుతూ మంజీరా నది లో కలుస్తూ నిజాంసాగర్ ప్రాజెక్టు లోకి వెళుతున్నది. పోచారం ప్రాజెక్టు పూర్తిస్థాయిలో నిడడంతో ఆయకట్టు రైతులందరూ హర్షం వ్యక్తం చేస్తున్నారు. పోచారం ప్రాజెక్టును జిల్లా నీటిపారుదల శాఖ చీఫ్ ఇంజనీర్ శ్రీనివాస్, ఎల్లారెడ్డి డీఈ వెంకటేశ్వర్లు, ఎల్లా రెడ్డి ఆర్డీవో ప్రభాకర్, స్థాని తహసీల్దార్ శ్రీనివాస్ రావు, ఎంపీడీవో ప్రభాకర్ చారి,ఎస్సై మల్లారెడ్డి తదుతరులు సందర్శించారు.



# బిక్కనూర్ మండలంలో అత్యధిక వర్షపాతం నమోదు

## ప్రాణ నష్టం జరగకుండా చర్యలు తీసుకున్న అధికారులు





బిక్కనూర్, సెప్టెంబర్ 01. సూర్య మెజర్ న్యూస్

జశనివారం రాత్రి నుండి ఆదివారం సాయంత్రం వరకు మండలంలో జిల్లాలోని అత్యధిక వర్షపాతం నమోదయింది. ఎమ్మార్వో శివప్రసాద్ తెలిపిన వివరాల ప్రకారం., మండలంలో 20 సెంటీమీటర్ల వర్షపాతం నమోదయిందని చెప్పారు. భారీ వర్షాల నేపథ్యంలో ఆదివారం ఉదయం నుండి ఎమ్మార్వో శివప్రసాద్, ఎంపీడీవో రాజకీయం రెడ్డి, ఎస్సై సాయి కుమార్, ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు వర్షాన్ని సైతం లెక్కచేయకుండా మండలంలోని ప్రతి గ్రామాన్ని సందర్శించి ఎక్కడ ప్రాణ నష్టం జరగకుండా చర్యలు చేపట్టారు. మండలంలోని రామేశ్వర్ పల్లి గ్రామంలో డబుల్ బెడ్ రూమ్ లలో చిక్కుకున్న 30 మందిని పోలీస్ సిబ్బంది రక్షించారు. రక్షించిన వారిని పునరావస కేంద్రాలు ఏర్పాటు చేసి వారికి కావలసిన భోజన సదుపాయాలు, ఇతర వసతి కల్పించారు. అలాగే రోడ్లపై పెద్ద ఎత్తున నీరు ప్రవహించడంతో ఎప్పటికప్పుడు నీటిని తొలగించేందుకు జెసిబిల సహాయంతో ప్రజల రవాణాకు ఇబ్బందులు కలగకుండా చర్యలు చేపట్టారు. అలాగే చెరువు కట్టల కోతకు గురైన వాటిని గుర్తించి ముందస్తుగా మొరంతో పూడ్చి వేయించారు. కాగా మండలంలో పెద్ద ఎత్తున పంటలు నీట మునిగాయి. తెల్లవారు జామునుండే అధికారులు వర్షాన్ని సైతం లెక్క చేయకుండా ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చర్యలు చేపట్టడం పట్ల మండల వాసులు అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు.

## వర్ష ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించిన మున్సిపల్ చైర్మన్





**కామారెడ్డి, సూర్య మేజర్ న్యూస్, సెప్టెంబర్ 01**

కామారెడ్డి మున్సిపాలిటీ పరిధిలో రికార్డ్ స్థాయిలో వర్షపాతం నమోదు కావడం వల్ల వర్ష ప్రభావిత ప్రాంతాలను మున్సిపల్ ·చైర్మన్ గడ్డం ఇందప్రియ చంద్రశేఖర్ రెడ్డి పర్యటించారు. పట్టణంలో 18వ వార్డు లో, జి ఆర్ కాలనీలోని వర్షం పాతం ఎక్కువగా ఉండటం వలన దగ్గరుండి మున్సిపల్ అగ్నిమాపక సిబ్బందిని ఫోన్ చేసి రప్పించారు. దాదాపు మూడు గంటల సమయం అక్కడ ఉండి జి ఆర్ కాలనీ వాసులకు వర్షపు నీళ్ల నుంచి బయటకు సహాయక చర్యలు చేపట్టారు. కాలనీవాసులు ఇళ్లలో ఎదు ర్కొంటున్నా ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. మరో రెండు రోజుల పాటు వర్షాలు ఉండే అవకాశం ఉన్నందున ఇంట్లో నుంచి బయటకు రావద్దని కోరారు. వర్షాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, అత్య వసరం అయితే బయటకు రావాలని సూచించారు. మున్సిపల్ చైర్మన్ తో పాటు మున్సిపల్ సుజాత, సిబ్బంది, ఫైర్ సిబ్బంది, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి వినాయక మండపానికి లడ్డు ప్రసాదం

- ♦ ప్రతి సంవత్సరం లాగానే ఈ సారి కూడా ఎమ్మెల్యే లడ్డూల పంపిణీ
- ♦ చిన్నా పెద్దా తేడా లేకుండా దాదాపు 3000 మండపాలకు పంపిణీ
- ♦ వరుసగా 6 వ సంవత్సరం పంపిణీకి ఏర్పాట్లు : బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి నరేందర్ రెడ్డి

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి**
**సెప్టెంబర్ 01, సూర్య మేజర్ న్యూస్**

కామారెడ్డి నియోజకవర్గ పరిధిలో వినాయక చవితి ఉత్సవాల సందర్భంగా ఏర్పాటు చేసే వినాయక మండపాలకు కామారెడ్డి శాసన సభ్యులు కాటిపల్లి వెంకట రమణ రెడ్డి పంపిణీ చేసే లడ్డు ప్రసాద తయారికి బీజేపీ పట్టణ అద్యక్షుడు భరత్, బీజేపీ సీనియర్ నాయకులు మోహన్ రెడ్డి లు పూజ కార్య క్రమం చేయటం జరిగింది. ఈ సందర్భంగా బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి నరేందర్ రెడ్డి మాట్లాడుతూ., ప్రతి సంవత్సరం లాగానే ఈ సంవత్సరం కూడా కామారెడ్డి నియోజకవర్గం పరిధిలోని ప్రతి వినాయక మండపానికి కేవీఆర్ లడ్డు ప్రసాదం అందజేయటం జరుగుతుందని, నియోజకవర్గ పరిధిలో ఏర్పాటు చేసే వినాయక మండపలకు చిన్నా పెద్దా తేడా లేకుం డా దాదాపు 3000 మండపలకు పంపిణీ చేస్తామని, వరుసగా 6 వ సంవత్సరం పంపిణీకి ఏర్పాట్లు చేస్తున్నామని అన్నారు. హిందువులు జరుపుకునే పండగలను మరింత ఉత్సాహంగా జరుపుకోవాలనే ఉద్దేశంతో కామారెడ్డి శాసన సభ్యులు కాటిపల్లి వెంకట రమణ రెడ్డి గత 6 సంవత్సరాలుగా వినాయక



మండపాలకు లడ్డు, దుర్గా మాత నవరాత్రి ఉత్సవాల సందర్భంగా అమ్మ వారికి చీర, శ్రీరామ నవమి కి శోభాయాత్ర, మాహ శివరాత్రి సందర్భంగా జాగరణ, ఉగాది పర్వదినం సందర్భంగా యెడ్ల బండి ఏర్పాటు ఇలా ప్రతి పండగలో అన్నిటికీ ముందుండి తానై నడిపిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకుడు తేలు శ్రీనివాస్, అసెంబ్లీ కన్వీనర్ లక్మారెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు విపుల్, కౌన్సిలర్ లు ప్రవీణ్, నరేందర్, నాయకులు వెంకట్ రెడ్డి, రాజు పాటిల్, సంతోష్ రెడ్డి, రజినీకాంత్, ప్రతాప్, రఘు, ప్రవీణ్, బాలమని, స్వరూప, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పొలాల అమావాస్య పండుగ

**రెంజల్, సూర్య మేజర్ న్యూస్, సెప్టెంబర్ 01** : మండలంలోని బోర్గం, తాడిబిలోలి, సాటపూర్ రెంజల్ గ్రామాలలో ఆదివారం పొలాల అమావాస్య వేడుకలను ఘనంగా నిర్వహించారు. శ్రావణమాసంలో చివరి అమావాస్యను పొలాల అమావాస్యగా పిలుస్తూ ఎడ్ల పొలాలను నిర్వహిస్తారు. తమ జీవన ఆధారానికి తోడ్పాటును అందించే దేవతలను, పశువులను, పెద్దలను పూజించే పర్వదినాన్ని పొలాల అమావాస్యన్ని అంటారు. పోలాల అమావాస్య రోజు మహిళలు ప్రత్యేకంగా పూజ కార్యక్రమాలు నిర్వహించి, పిండి వంటలు చేసి నైవేద్యాలను సమర్పిస్తారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, రైతులు, చిన్నారులు పాల్గొన్నారు.



## పదవి విరమణ పొందిన ఉపాధ్యాయునికి సన్మానం.

**ఎడపల్లి, సెప్టెంబర్ 01, సూర్య మేజర్ న్యూస్**

ఎడపల్లి మండల కేంద్రంలోని వి ఆర్ ఆర్ ఫంక్షన్ హాల్ లో ఆదివారం మండల ఎంఈఓ రామారావు పదవి విరమణ సందర్భంగా ఉపాధ్యాయులు, బంధువులు సన్మాన కార్యక్రమంను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఈఓ రామారావు మాట్లాడుతూ., ఉపాధ్యాయ వృత్తిలో 34 సంవత్సరాల సుదీర్ఘకాలంలో విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దడంలో ఎంతో సంతోషాన్ని ఇచ్చిందని, ఉపాధ్యాయ వృత్తి సమాజంలో ఎంతో గౌరవం ఉంటుందని, వృత్తిలో నా అభివృద్ధికి పాటుపడిన అందరికీ కృతజ్ఞతలు తెలిపారు. పదవీ విరమణ కార్యక్రమానికి జిల్లా పిఆర్టియు అధ్యక్షులు రవి కిరణ్, మాజి జడ్పీ వైస్ చైర్మన్ ఎల్లయ్య రజిత యాదవ్, ఉప సర్పంచ్ ఆకుల శ్రీనివాస్, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.



## పలు కుటుంబాలను పరామర్శించిన సునీల్ కుమార్

**భీమ్‌గల్ సెప్టెంబర్ 01, సూర్య మేజర్ న్యూస్**

భీమ్‌గల్ మండలం రాహత్ నగర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు సేవాలాల్ వాళ్ళ తమ్ముడు భార్య ఇటీవల అనారోగ్యంతో మరణించారు ఈ విషయాన్ని తెలుసుకున్న బాల్కొండ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ముత్యాల సునీల్ కుమార్ వారి కుటుంబ సభ్యులను పరామర్శించి సంతాపాన్ని తెలిపారు. అలాగే మండలంలోని దేవక్కపేట్ గ్రామానికి చెందిన సాయిలు వాళ్ళ మామ ఆనంద్ ఇటీవల అనారోగ్యంతో మరణించడంతో వారి కుటుంబ సభ్యులను పరామర్శించి సంతాపాన్ని తెలిపారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## ఆలయానికి ఫ్యాన్లు వితరణ చేసిన అసిస్టెంట్ మేనేజర్

**భిక్కనూర్, సెప్టెంబర్ 01, సూర్య మెజర్ న్యూస్**

మండల కేంద్ర శివార్లో ఉన్న దక్షిణ కాశీగా పిలవబడే శ్రీ సిద్ధ రామేశ్వర ఆలయానికి, ఆదివారం మండల కేంద్రానికి చెందిన పురం రాకేష్- అనూష దంపతులు ఆలయంలో భక్తుల సౌకర్యార్థం ఆరు ఫ్యాన్ లను ఆలయ కమిటీ సభ్యులకు విచారణగా ఇచ్చారు. కాగా పురం రాకేష్ మాచారెడ్డి మండల కోపరేటివ్ బ్యాంక్ అసిస్టెంట్ మేనేజర్ గా విధులు నిర్వహిస్తున్నాడు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు పురం రాకేష్ దంపతులను శాలువా కప్పి ఘనంగా సత్కరించి స్వామివారి తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



# పునరావాస కేంద్రానికి తరలింపు.

బీర్కూర్, సెప్టెంబర్ 01, సూర్య మేజర్ న్యూస్

బీర్కూరు మండలంలో గత రెండు రోజుల నుండి కురుస్తున్న భారీ వర్షానికి గ్రామంలోని ఇండ్లు కూలిపోయే పరిస్థితిలో ఉన్న నాలుగు కుటుంబాలను గవర్నమెంట్ హై స్కూల్ నందు వీరికి పునరావాసం కల్పించామని తాసిల్దార్ లతా తెలిపారు. ఎవరైనా ఇల్లు కూలిపోయే పరిస్థితిలో ఉంటే, ఇంట్లోకి వరద నీరు చేరితే తక్షణమే అధికారులకు తెలియజేయగలరని, వారికి పునరావాసం కేంద్రానికి తరలిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ మహబూబ్, కార్యదర్శి గంగారం, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.



## ఆర్థిక సహాయం అందజేసిన ఎన్.ఎస్.యు.ఐ యువకులు

భీమ్‌గల్, సెప్టెంబర్ 01, సూర్య మేజర్ న్యూస్

భీమ్‌గల్ పట్టణానికి చెందిన 60 సంవత్సరాల మహిళ జుబేదా గత రెండు సంవత్సరాలుగా అనారోగ్యంతో బాధపడుతుంది. ఈ విషయం తెలుసుకున్న ఎన్.ఎస్.యు.ఐ యువకులు ఆ కుటుంబానికి ఆర్థిక సహాయం చేశారు. ఈ సందర్భంగా సయ్యద్ రెహమాన్ మాట్లాడుతూ అనారోగ్యంతో బాధపడుతున్న జుబేదా దీనస్థితిని అర్థం చేసుకొని దాతలు ముందుకు వచ్చి ఆర్థిక సాయం ఇవ్వాలని ఆయన కోరారు. అలాగే జుబేదా విషయాన్ని కాంగ్రెస్ జిల్లా నాయకులకు తెలియజేసి ప్రభుత్వం ద్వారా ఉచిత వైద్యం అందేలా ప్రయత్నం చేస్తానని వారి కుటుంబానికి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమం లో అరవింద్, రహీల్,అభినవ్ రుమాన్ తదితరులు యువకులు పాల్గొన్నారు.



## బదిలీ అధికారికి సన్మానం..

భీమ్‌గల్, సెప్టెంబర్ 01, సూర్య మేజర్ న్యూస్:

భీమ్‌గల్ వ్యవసాయ శాఖలో పని చేసి మోర్తాడ్ కు బదిలీ పై వెళుతున్న అధికారికి సన్మానం చేశారు. స్థానిక వ్యవసాయ శాఖ లో పని చేసిన లక్పతి ఈ ప్రాంతంలోని వ్యవసాయదారులకు సేవలందించారు. ఇటీవల ప్రభుత్వం చేపట్టిన బదిలీల్లో భాగంగా మోర్తాడ్ కు ట్రాన్స్ఫర్ అయ్యారు. ఈ సందర్భంగా ఆయనకు మున్సిపల్ 6 వ వార్డ్ కౌన్సిలర్ సీహెచ్ గంగాధర్ ఆధ్వర్యంలో సన్మానం నిర్వహించారు. ఈ కార్యక్రమం లో కౌన్సిలర్ బొదిరే నర్సయ్య, సురేష్, నరేష్, విజయ్, సుమన్, మూడేడ్ల అశోక్ ఉన్నారు.



# హైదరాబాద్ - బోధన్ ప్రధాన రహదారిపై కూలిన చెట్టు.

## సుమారు గంట వరకు నిలిచిపోయిన ట్రాఫిక్.





నాగిరెడ్డిపేట, సెప్టెంబర్ 01, సూర్య మేజర్ న్యూస్

నాగిరెడ్డిపేట మండలంలో భారీ వర్షాలు కురుస్తున్నందున నాగిరెడ్డిపేట మండల కేంద్రం వద్ద ఆదివారం సాయంత్రం హైదరాబాద్ - బోధన్ ప్రధాన రహదారిపైన భారీ మర్రి చెట్టు కూలిపోయింది. దీంతో మండల కేంద్రంలో సుమారు గంట వరకు ట్రాఫిక్ కు తీవ్ర అంతరాయం ఏర్పడింది. చెట్టు ప్రధాన రహదారి పైన కూలిపోవడంతో ఇరువైపులా వాహనాలన్ని నిలిచిపోయాయు. చెట్టు తొలగించే వరకు ఎక్కడికక్కడే నిలిచిపోయాయి. దీంతో ట్రాఫిక్ జామ్ అయింది. ఎల్లారెడ్డి ఆర్డీవో ప్రభాకర్ పోచారం ప్రాజెక్టు సందర్శనకు వెళ్లి తిరిగి వస్తుండగా ఈ చెట్టు రోడ్డు పైన కూలిపోయి, ట్రాఫిక్ జామ్ కావడంతో ఆయన వెంటనే స్పందించి జాతీయ రహదారి పనులు చేస్తున్న వారికి సమాచారమిచ్చి, హిటాచీ, జెసిబి లను రప్పించి వెంటనే రోడ్డుపై అడ్డంగా ఉన్న చెట్టును తొలగింపజెశారు .దీంతో ట్రాఫిక్ క్లియర్ అయ్యింది. మండల కేంద్రంలో భారీ చెట్టు ప్రధాన రహదారిపై కూలిపోయిన ఆ సమయంలో వాహనదారులు ఇవ్వరు ఈ ప్రాంతం నుంచి వెళ్లకపోవడంతో ఎవరికి ఎలాంటి ప్రమాదం జరగలేదు.

# మండలంలో భారీగా వర్షం....

## రాకపోకల బంద్


రాజంపేట, సెప్టెంబర్ 01, సూర్య మేజర్ న్యూస్ : రాజంపేట మండలంలో శనివారం సాయంత్రం నుండి కురుస్తున్న భారీ వర్షంతో చెరువులు, కుంటలు నిండి పొంగిపోర్లుతున్నాయి. కొన్ని చోట్ల గోడలు తడిసి కూలిపోతున్నాయి. రాజంపేట నుంచి శివాయిపల్లి వెళ్లే మార్గమధ్యంలో ఉన్న ఆర్యల్లా వాగు ఉద్రిక్తంగా ప్రవహించడంతో స్థానిక వారి సహాయంతో పాటు రాకపోకలు నిలిపివేయడం జరిగింది. ఆరేపల్లిలోని తురకవాని చెరువు నిండి వరద నీరు అలుగు పారుతోంది. ఆరేపల్లి, ఆరేపల్లి తాండ గ్రామాలకు రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. గ్రామస్తులు అవసరమైతే తప్ప బయటకు రావద్దని పంచాయతీ పేర్కొన్నారు. గుండారం, ఎల్లాపూర్ తాండ బ్రిడ్జి మీది నుంచి నీరు ప్రవహిస్తుంది. కొండాపూర్ గ్రామంలో ప్రైమరీ స్కూల్ గోడ విరిగిపడిందని ఎంపీడీఓ తెలిపారు. కావున ప్రజలు అవసరం అయితే తప్పకుండ బయటకు రావొద్దని హెచ్చరిస్తున్నారు.



వర్షంతో కూలిన పాఠశాల గోడ.



ఉధృతంగా ప్రవహిస్తున్న తురకవాని చెరువు.



రాజంపేట నుండి శివాయి పల్లి మధ్య రాకపోకలు నిలిపి వేసిన దృశ్యం

# జిల్లా వ్యాప్తంగా భారీ వర్షాలు. ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలి.

## ఎస్పీ సింధు శర్మ

కామారెడ్డి బ్యూరో, సూర్య మేజర్ న్యూస్, సెప్టెంబర్ 01

జిల్లాలో కురుస్తున్న భారీ వర్షాల వల్ల ప్రజలకు ఏవిధమైన ఇబ్బందులు తలెత్తకుండా తగు చర్యలు చేపట్టామని జిల్లా ఎస్పీ సింధు శర్మ అన్నారు. జిల్లాలోని వివిధ శాఖల సమన్వయంతో ప్రజలకు ఏవిధమైన ఇబ్బందులు లేకుండా ప్రణాళికా బద్ధంగా పని చేయాలని అధికారులకు సూచించారు. వర్షాల ప్రభావం, వరద పరిస్థితిలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు తదితర అంశాలపై ప్రజలను ఎప్పటికప్పుడు సామాజిక మాధ్యమాల ద్వారా ప్రజలను చైతన్య పర్చాలని సూచించారు. ప్రజలు కూడా వరద నీటి ఉధృతిని అంచనా వేయకుండా నదులు, కాలువలు, కుంటలు దాటే ప్రయత్నం చేయవద్దన్నారు. విద్యుత్ స్తంభాల సమీపంలోకి వెళ్లవద్దని, ప్రజలు జాగ్రత్తగా ఉండాలని సూచించారు. బయటకు రావద్దని అత్యవసరమైతే 100 కు డయల్ చేయాలని ఆమె సూచించారు.

